# సత్యస్వరూపమైన ఆత్మ

## Spirit of Truth

## ఉపోద్ఘాతము

ఇది యోహాను 2, 3 పత్రికల అధ్యయనము. క్రీస్తు విరోధులు దేవుని పిల్లలను మోసపరచు వారి దుష్ట పన్నాగములో చురుకుగా ఉండుట వలన అతడు తన రెండవ పత్రికను వ్రాసియున్నాడు (1 యోహాను 2:26; 4:2, 4; 2 యోహాను 11). ఈ పాఠము యొక్క ఒక గురి, మత తత్వవేత్తలకు క్రైస్తవులు ఎలా స్పందిస్తారో తెలిసికొనుట. మత వేదాంతము మానవ జ్ఞానము ననుసరించి "సత్య మనగానేమో" బోధించు ప్రయత్నము. దయచేసి, మూడవ భాగములో "జీవవాక్యము" అను రెండవ పాఠమును మరల చదవండి. ఇష్టపూర్వకముగా సత్యమును తిరస్కరించు బైబిలు బోధకుడు యోహాను లెక్కల ప్రకారం అబద్ధికుడు (1 యోహాను 5:6-10). అబద్ధికుడు వ్యక్తి యొక్క "ఆత్మ" స్థితిని వివరిస్తాడు.

మన వ్యక్తిగత జీవితమును గూర్చి క్రీస్తు ద్వారా దేవుని నుండి మనం పొందిన సత్యమును అభినందించుట ఈ పాఠము యొక్క మరొక గురియైయున్నది. సాతాను అబద్ధములకు ఇదొకటి మాత్రమే ప్రత్యమ్నాయము (యోహాను 8:42-47). మూడవ గురి, ప్రేమను యెరిగిన క్రైస్తవులు నశించిన దానిని వెదకి రక్షించు యేసు పరిచర్యలో ఎలా పనికలిగి ఉంటారో చూపించుట. ఇది మూడవ యోహాను అధ్యయనము.

"అనేకమంది కుమారులను మహిమకు" తెచ్చు ప్రత్యేక ఉద్దేశము కొరకు దేవుడు పరలోక మందు, భూమిమీద అధికారమంతటిని యేసుక్రీస్తునకు ఇచ్చియున్నాడు (హెబ్రీ. 2:10). ఆయన మనుష్యకుమారునిగా భూమిమీదకు వచ్చి, క్రైస్తవుల కొరకు దేవుని చిత్తమైన దేవుని రాజ్యమును గూర్చి బోధించినాడు (మత్తయి 4:23; 6:10). "యేసు-నేనే మార్గమును, సత్యమును, జీవమును నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" యోహాను 14:6 అని ప్రకటించినాడు. అపొస్తలులుగా ఉండుటకు ఆయన తర్ఫీతు ఇచ్చిన మనుష్యులతో తరువాత "**సత్యస్వరూపియైన ఆత్మ** వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" యోహాను 16:13. అని చెప్పినాడు. సత్యమును గ్రహించిన అపొస్తలులలో యోహాను ఒకడు మరియు తన మూడు పత్రికల గ్రహీతలకు అతడు దానిని ప్రకటించినాడు. అతడు తన పత్రి కలలో 20 సార్లు ఆత్మీయ జీవితపు అంశములను **సత్యమునకు** సంబంధింప జేసినాడు మరియు అతని సువార్తలో అనేకసార్లు అలా చేసినాడు. అవి వ్రాయబడిన విధాన ములోనే మనము అతని పత్రికలను సమీపించుదము. పేతురు పత్రికలు చదువు చుండగా మనము మొదటి శతాబ్దపు ప్రమాణరూపమును చూచియున్నాము. దయచేసి 1, 2 పేతురు: రెండవ భాగము, ఒకటి, రెండు పాఠములను చూడండి.

## పాఠము

**2 యోహాను 1** ఎ. యోహాను తనను తాను "పెద్ద"గా పరిచయము చేసికొనియున్నాడు. అతడు తనకు తాను పెద్దగా సంబోధించుకొనలేదు; కాబట్టి, పెద్దలలో ఒకడిగా, అతడు ఈ పరిచయమును చేసియుండక పోవచ్చును. పెద్ద అను మాట presbuteros అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. presbu అనగా వృద్ధుడు అని అర్థము. బహుశా, అతడు తన పత్రికల గ్రహీతలకు దేవుని రాజ్యమును బోధించిన పెద్దలలో ఒకడైయుండవచ్చును. తన మూడవ పత్రిక గ్రహీతలు తనను గుర్తించుటకు కూడ "పెద్ద" అని వాడియున్నాడు. పెద్ద, పరలోకమందు ప్రధాన కాపరిగా యేసుతో, భూమిమీద దేవుని గొఱ్ఱెలను కాయుటకు బహుమందిలో ఒకడై యున్నాడు (అపొ. కార్య. 15:13, 22; గలతీ. 2:9; 1 పేతురు 5:1-4).

ఇది సంఘ ప్రభుత్వమును గూర్చిన సత్యము. సంఘ నాయకత్వపు పాత్రలో "బోధకుని" యొక్క బాగా వ్యాప్తి చెందిన ఇష్టపూర్వక అంగీకారము, మానవజ్ఞానము ద్వారా కలిగినిన వేదాంతము. **అది సత్యము కాదు.** ఇది యేసు నియమించిన సంఘ ప్రభుత్వము నుండి సంఘమును బయటకు నడిపించుటలో మొదటి మెట్టు. దశా బ్దాల తరబడి ఈ అభ్యాసము కొనసాగినప్పుడు అది స్పష్టమవుతుంది మరియు తరువాత అది వంశానుక్రమ నాయకత్వమవుతుంది. ఇది దానిని అభ్యాసముగా చేసి కొన్నవారికి అల్ప విషయములకు ప్రాముఖ్యత ఇచ్చినట్లు ధ్వనిస్తుంది; అయిన ప్పటికి, దానిపై మాట్లాడవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటె, **సంఘ ప్రభుత్వమును గూర్చిన సత్యమును మార్చుట** సాతాను కలిగియున్న అతి ప్రమాదకరమైన ఆయుధము. రాజుగా, రక్షకునిగా దేవునిచేత ఎన్నుకొనబడుట నుండి యేసును అనర్హునిగా చేయుటకు సాతాను ఎంతో ప్రయత్నించి నాడు (మత్తయి 4:9, 10). సాతాను యుక్తులను గమనించుటకు, పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా పెద్దలుగా నియమింపబడిన, ఎఫెసులోని పెద్దలను పౌలు హెచ్చరించినాడు (అపొ. కార్య. 20: 28-30). మహిమ కొరకైన పెద్దల సహజ అవసరతను తృప్తిపరచవలెనన్న కోరిక పౌలు సంబంధము, సాతాను యొక్క అవకాశము. మనలో దేవుడు సృజించిన అవసరతల తృప్తికి, దేవుడే ప్రణాళికలను ఇస్తాడు; అయనప్పటికి, మనము తృప్తిని పొందుటకు వెదకుచుండగా, సత్యమందు నిలిచియుండ వలెను (యోహాను 5:44).

ఒక ప్రత్యేకమైన సంఘములో, ప్రభువు సంఘ సభ్యుడైన సువార్త బోధించు వ్యక్తి పెద్దగా కూడ ఉండవచ్చును; అయితే, అది బోధకుని యొక్క కార్యాలయము కాదు (1 తిమోతి 5:17; హెబ్రీ. 13:17). బోధకుడు అని తర్జుమా చేయబడిన kerux అను గ్రీకు మాటకు నాయకుడని అర్థము కాదు. దాని అర్థము ప్రకటించుట. పౌలు, బర్నబా మొదటి సువార్త ప్రయాణములో మనము చూచినట్లుగా బాల్య దశలో ఉన్న సంఘము కొంత కాలము వరకు పెద్దలను కలిగి

యుండకపోవచ్చును. అలాంటి సందర్భములలో, వివిధ కార్యక్రమములు ఎవరి ఆధీనములో జరుగవలెనో సభ్యు లందరూ అంగీకరించి నిర్ణయించవలెను. ఎవరూ తనకు తాను నియిమించుకొన కూడదు. పౌలు అపొస్తలత్వపు అధికారము ద్వారా ప్రతి సంఘములో వారు పెద్దలను నియమించి నారు. వారు దేవుని రాజ్యమును ప్రకటించుట ద్వారా సంఘములు రూపొందిన తరువాత ఒకటి, రెండు సంవత్సరములలో వారు ఈ నియామకములు చేపట్టినారు (అపొ. కార్య. 14:23; 20:25).

**2. యోహాను 1 బి.** యోహాను తన రెండవ పత్రికను "ఏర్పరచబడినదైన అమ్మ గారికిని ఆమె పిల్లలకును శుభమని చెప్పి వ్రాయునది. నేనును, నేను మాత్రమే గాక సత్యము ఎరిగిన వారందరును" అని సంబోధించినాడు. ఈమె దేవుని ప్రజల సంఘ ములో మహిళా సభ్యురాలై యుండవచ్చును; అయినా; "ఏర్పరచబడినదైన అమ్మ గారు" అను మాట బహుశా సంఘమును అని ఉండవచ్చును. ఈ సాధ్యతకు ఒక కారణము; పేతురు సంఘమును గుర్తించుటకు వాడిన eklektos అను గ్రీకు మాటనే యోహాను వాడినాడు. అది ఏర్పరచబడిన లేక ఎన్నుకొనిన అని తర్జుమా చేయబడ వచ్చును. రెండవ భాగము, మొదటి పాఠము రెండవ విషయమును చూడండి.

"ఏర్పరచబడినదైన అమ్మగారు" అంటే సంఘమని ఆలొచించుటకు మరొక ప్రాముఖ్యమైన కారణము, "అనేకులైన వంచకులు" సంఘ సభ్యులపై వ్యక్తిగతంగా దాడులు చేస్తూ ఉండటం (2 యోహాను 7). ఈ తత్వవేత్తలలో కొందరు "క్రీస్తుబోధను విడిచి ముందుకు సాగుచున్నారు" 2 యోహాను 9. యోహాను వారు దేవుని కలిగిలేరని గుర్తించినాడు. కొరింథీ పత్రికలో పౌలు వ్రాసినట్లు వారు "క్రీస్తునందు పసిపిల్లలు" కారు. వారిలో కొందరు సభ్యులు కూడ "వ్రాయబడిన దానిని అతిక్ర మిస్తున్నారు" (1 కొరింథీ. 2:12, 13; 3:1; 4:6).

యోహాను మూడవ పత్రిక సంఘములో ఒక ప్రత్యేక సభ్యునికి వ్రాయబడినది. ఇతనిని యోహాను గాయు అని పిలిచియుండుట వలన, ఒక వేళ అతను తన రెండ వ పత్రికను సంఘ సభ్యులలో ఒక ప్రత్యేక సభ్యురాలికి వ్రాసియున్నట్లయితే, "ఏర్పరచబడిన అమ్మగారిని" పేరుపెట్టి పిలిచియుండేవాడు. యోహాను తన ప్రకటన గ్రంధ ములో సంఘమును క్రీస్తు వధువుగా చూపించినాడు-19:7, 8 చూడండి. వివాహము అంటే ఏమిటి మరియు స్త్రీ పురుష లింగ బేధమును గూర్చి సత్యము ఎరిగిన వివేక వంతులైన ప్రజలు, యోహాను సంఘమును స్త్రీ లింగముగా చిత్రీ కరించినాడని వ్యాఖ్యా నిస్తారు. అతడు అదే చిత్రీకరణను తన రెండవ పత్రికలో వాడి ఉంటాడు. బహుశా, వివాహ మనగానేమి మరియు పాశ్చాత్య ప్రపంచములో స్త్రీ పురుషులనగానేమో నవీన కాలపు వేదాంతము, వారి వ్యాఖ్యానము కొరకు వేరు ఆలోచన విధానమును తీసి కొంటున్నది.

**2 యోహాను 2.** "మనలో ఉన్న సత్యము" అను మత సంబంధమైన ఉద్దేశము, మానవ జ్ఞానము మరియు వేదాంతముల చేత అభివృద్ధి చెందిన మత ప్రపంచము నుండి తప్పిపోయినది (1 కొరింథీ. 1:21). యేసుక్రీస్తు దేవుని రాజ్యము "లోనున్నది బయటకు పంపు" మతముగా తెలియజేసినాడు (లూకా 17:20, 21). దేవుడు పాత నిబంధనలో "బయటిది లోపలికి వచ్చు" జీవిత నాణ్యతను చూపించినాడు. దేవుడు ఇశ్రాయేలీయులు ఐగుప్తు దాస్యము నుండి విడిపింప బడిన తరువాత సీనాయి పర్వతము వద్ద వారికీ నిబంధనను ఏర్పాటుచేసియున్నాడు. ఇది తాత్కాలిక ఏర్పాటు, దీనితో దేవునికి సంతోషములేదు; అయినప్పటికి, ఇశ్రాయేలీయులు అబ్రా హాము కలిగియున్న "పరిపూర్ణ విశ్వాసము" యొక్క నాణ్యత కలిగిలేరు. మెస్సీయ వచ్చుటకు ఇదిసరియైన సమయం కాదు (గలతీ. 1:4-7; హెబ్రీ. 10:5-10; యాకోబు 2:22). యోహాను తన మొదటి పత్రికలో "లోనిది బయటకు వెళ్ళుట" అనగానేమో స్పష్టముగా పొందుపరచినాడు (1 యోహాను 2:3-6). క్రైస్తవులు కృపచేత సర్వ హక్కులతో దేవుని పిల్లలైయున్నారు. ఇది సత్యము మన విశ్వాసముతో సమానార్ధకమైనది. ఈ సత్యము మనలో ఉన్నది. దేవుని వాక్యము వినుట వలన మరియు ఏమి విన్నామో దానియందు విశ్వాసము కలిగియుండుట వలన సత్యము మనలో ఉన్నది. మనము భూమిపై జీవించుచుండగా, దేవుని కుమారులుగా గుర్తింపబడుదుము (1 యోహాను 3:1; రోమా 8:16). యోహాను రెండవ పత్రిక యొక్క గ్రహీతలు ఈ సత్యము వారిలోనే కలిగి యున్నారు. వారి ఆత్మీయ ఎదుగుదలలో వారు చాలా కష్టపడి పనిచేసినారు. "మేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టుకొనక మీరు పూర్ణఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" 2 యోహాను 8 అని యోహాను వారిని అర్థించినాడు. వారు "బయట నుండి లోనికి వచ్చు" మతమును అంగీకరించినట్లయితే, వారు దేనికొరకైతే పనిజేసినారో దానిని వారు పోగొట్టుకొంటారు.

"నోటిలోనికి పోవునదంతయు కడుపులో పడి బహిర్భూమిలో విడువబడును గాని నోటనుండి బయటకు వచ్చునవి హృదయములోనుండి వచ్చును; ఇవే మను ష్యుని అపవిత్రపరచునని మీరు గ్రహింపరా?" మత్తయి 15:17-18 అని యేసు అడిగినప్పుడు, "లోపలినుండి బయటకు వెళ్ళు" సత్యము, న్యాయానుసారులైన పరిసయ్యులు మరియు ధర్మశాస్త్రోపదేశకులకు ప్రకటించ బడినది. మన నూతనజన్మ క్రమమునందు మనము నూతన నిబంధనను అంగీకరించితిమి గనుక దేవుని జీవ నియమములు క్రైస్తవుల హృదయములు, మనస్సులలో వ్రాయబడినవి. "ఈ విషయమై పరిశుద్ధాత్మ కూడ మనకు సాక్ష్యమిచ్చుచున్నాడు. ఏలయనగా-ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధన ఇదే-నా ధర్మ విధులను వారి హృదయము నందుంచి వారి మనస్సుల మీద వ్రాయుదును. అని చెప్పిన తరువాత-వారి పాపము లను వారి అక్రమము లను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను" హెబ్రీ 10:15-17. అందుకే పాపమెరుగని యాజకుడైన యేసుక్రీస్తు, మన మనసాక్షులలోనుండి దోషా రోపణను శుద్ధిచేయుటకు సిలువపై తన రక్తమును చిందించినాడు (హెబ్రీ 10:12, 13). ఇది క్రైస్తవులలో ఉన్న మరొక సత్యము.

పరిశుద్ధాత్ముడు ఈ సత్యములకు మాత్రమే సాక్ష్యమిచ్చుట కాదుగాని, యేసు పాపపరిహారార్థ బలి, విశ్వాసము ద్వారా క్రైస్తవలు అంగీకరించిన ఒక సత్యమవుట వలన, తండ్రియైన దేవుని పరిశుద్ధాత్మ మనలో నివసిస్తాడు (1 యోహాను 4:13-16). "ఎలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమై నప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు" కొలొస్స. 3:3, 4 అని దేవుని కుమా రుని రాజ్యములోనికి మార్చబడిన కొలొస్సలోని పరిశుద్ధులకు పౌలు చెప్పినట్లు **"మనలో నిలుచుచు** మనతో ఎల్లప్పుడు ఉండు సత్యము" (2 యోహాను 2) అని యోహాను అదే సత్యమును ప్రతిధ్వనింపజేసినాడు.

**2 యోహాను 3.** "సత్యప్రేమలు మనయందుండగా తండ్రియైన దేవుని యొద్ద నుండియు, తండ్రి యొక్క కుమారుడగు యేసుక్రీస్తు నొద్దనుండియు కృపయు కనికరము సమాధానమును మనకు తోడగును." "మనయెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగిన వారమై దాని నమ్ముకొని యున్నాము; దేవుడు ప్రేమస్వరూపియైయున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవుని యందు నిలిచియున్నాడు, దేవుడు వాని యందు నిలిచియున్నాడు" 1 యోహాను 4:16 అని యోహాను ఇంతకముందే వివరిం చినట్లు సత్యప్రేమలు విడదీయబడనేరవు. అందుకనే దేవుని మరియు మానవులను ప్రేమించమను పాత ఆజ్ఞ, ఇప్పుడు క్రొత్త ఆజ్ఞగా అంగీకరించబడుతుందని యోహాను చెప్పినాడు (2 యోహాను 5). "చీకటి గతించుచున్నది, సత్యమైన వెలుగు ఇప్పుడు ప్రకాశించుచున్నది గనుక అది ఆయన యందును మీ యందును సత్యమే" 1 యోహాను 2:8. "ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచియుండలేదు; మన మొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలిచియుండును; ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును" 1 యోహాను 4:12 ఇది సత్యము. దీనితోనే యోహాను గ్రహీతలను తన రెండవ పత్రిక విషయము లోనికి కదిలించి యున్నాడు.

**2 యోహాను 4-6.** క్రైస్తవులు సత్యమునందు విశ్వాసము కలిగియున్నారు; దేవుని రాజ్యమును గూర్చిన సత్యము; ఆయన నిత్య రాజ్యములో మన పాత్రను గూర్చిన సత్యము; జీవమనగానేమో మరియు క్రొత్త నిబంధనను గూర్చిన సత్యము. దేవుడు నిజ జీవమైయున్నాడు, "ఆయనయందు చీకటి ఎంత మాత్రమును లేదు" యోహాను 1:5. యేసు మానవజాతి కొరకు కృపాసత్యములను తీసికొనివచ్చియున్నాడు (యోహాను 1:17; హెబ్రీ 1:3). ఆయన మన జీవితములకు వెలుగై యున్నాడు. దేవుని వాక్యపు మన అధ్యయమునందు మనము మరెక్కువ సత్యమును అర్థము చెసికొనచుండగా మన విశ్వాసము వృద్ధిచెందుతుంది. ఎందుకంటె "క్రైస్తవులు సత్యమునందు నడుచు దురు," మనమెదుర్కొను పరిస్థితులను గూర్చి, సత్యము మన విలువ పద్ధతి కాబట్టి దానినుండి పరిశుద్ధులు నీతిని అభ్యసిస్తారు. మన సహోదరులను ప్రేమించమను దేవుని ఆజ్ఞను మనము అంగీకరిస్తాము; కాబట్టి దేవుడు ఆజ్ఞాపించిన దానిని చేయుట ద్వారా క్రైస్తవులు ప్రేమా స్వరూపులవుతారు-దానిలో మనమెదుగుతాము మరియు "దేవస్వభావము నందు పాలివారవు తాము" 2 పేతురు 1:4.

యోహాను తన మొదటి పత్రికను విడదీయు ప్రకటనతో ముగించినట్లు కనిపిస్తుంది. "చిన్నపిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి." క్రైస్తవ మతము "లోపలినుండి బయటకు వెళ్ళు" సత్యమైనందున; అతని వాక్యము అతను మరల మరల వాడిన సత్యము అను మాటతో "అడుగువేసి" యుండవచ్చును "క్రైస్తవులలో సత్యము నివశించును." "ఆత్మతో సత్యముతో" కాకుండా దేవుని ఆరాధిం చుటలోని మత ప్రవర్తన అంతా, బహుశా విగ్రహారాధన అవుతుంది (యోహాను 4:23, 24). తండ్రియైన దేవునికి సంబంధించి ఆత్మీయ దృక్పథము లేకుండ, యేసు యాజకత్వము లేకుండ, పాటలు పాడుట, ప్రార్థన చేయుట, "ఆత్మతో సత్య ముతో చేయునవి కానందున, అవి "విగ్రహారాధన"కు సంబంధించినవి అవుతాయి. అయినా కూడ అది ఒక విధమైన ఆరాధన. ఒక వేళ అది ఆరాధన పరిచర్య కావచ్చును, లేక కొంత మంది ఒక గదిలో కూర్చొని పాటలు పాడుట, ప్రార్థించుట కావచ్చును. అల వాటుగా చేసే అభ్యాసములు వారి అనుచరుల ఉద్దేశములను స్థాపించు క్రియలు కావచ్చును. వారు చేతులు పైకెత్తి ఆకాశము వైపుచూస్తూ నిలబడవచ్చును లేక వారు ముఖములు నేలకు వంచి సాగిలపడవచ్చును. ఇలాంటి క్రియలు మంచివి కాదని మనము చెప్పుట లేదు. మన ప్రశ్న! "ఆత్మతో సత్యముతో" అని చెప్పుటలో యోహాను ఉద్దేశమిదేనా? అతని ముగింపు హెచ్చరికకు ఇది సంబంధించి ఉందా?

శ్రోతలను ఏర్పాటు చేయుటకు మత గుంపులు ఉజ్జీవ ప్రసంగీకులకు ఎంతో ధనమును వెచ్చిస్తారు. వారు తమ ప్రసంగములో కొన్ని లేఖనభాగములను ఉచ్చరించి ప్పటికి, వారి గురి దేవుని రాజ్యమును ప్రకటించుట కాదు. ఆ కార్యక్రమము యొక్క గురి శ్రోతలను "ఆత్మీయ స్థితి"లో ఉంచుట. ఈ విధమైన ఏర్పాటు ఒక విగ్రహమును రూపొందిస్తుంది మరియు అది అనేక మత వలయములలో ఉంటుంది. "గొప్ప సంఘములు" అని పిలువబడేవి మానసిక స్థితిని నిర్మించు ప్రణాళికలలో వృద్ధి చెందు తున్నాయి. ఆ మానసిక స్థితి త్వరగా వాడిపోతుంది, అనుచరులు ఆత్మీయ సత్యము లేకుండ విడిచిపెట్టబడతారు. ఈ విధమైన మతములో కొన సాగవద్దు అని పౌలు జాగ్రత్తలు చెప్పియున్నాడు (1 కొరింథీ. 2:4, 5). ఇది క్రైస్తవులకు ప్రోత్సాహము అక్కర లేదని చెప్పటము కాదు, మనకు అవసరమే, అయితే ప్రభావితమైన ఏర్పాట్లు మాత్రమే "ఆత్మతో సత్యముతో" దేవుని ఆరాధించుటను పుట్టించదు. "ఆత్మతో సత్యముతో" ఆరాధన అను మన నిర్వచనములో "సజీవయాగముగా మన శరీరములను అర్పించుట" చేర్చవలసిన అవసరం ఉన్నదని దయచేసి గమనించండి (రోమా 12:1, 2; 1 పేతురు 2:4, 5).

విగ్రహములనేవి ఎప్పుడూ ఏదో ఒక భౌతిక స్వరూపముతో రావు. ధనాపేక్ష విగ్రహారాధన (కొలొస్స. 3:5). ప్రతి విధమైన విగ్రహారాధనలు తత్వవేత్తల ద్వారా స్థాపించబడతాయి. వారి తత్వజ్ఞానము, మలచబడిన లేక చెక్కబడిన ఆకారము యొక్క సన్నిధిలో, మంత్రములు, కదలికలు, గురుతులు, పూసలు, దారములు మరియు కొన్ని రకములైన అర్పణలు కలిగిఉంటుంది. ఈ విధమైన విగ్రహారాధన స్పష్టముగా కనిపిస్తుంది. క్రైస్తవులు అభ్యాసించు ఏ కార్యక్రమమైనా, లోపల నుండి బయటకు వెళ్ళు కార్యక్రమమైయుండవలెను; లేనిచో, అది ఒక విధమైన విగ్రహారాధనయే.

ఆదాము హవ్వలు నిబంధన మీరిన కాలము నుండి దేవుని ప్రజల కొరకు యేసుక్రీస్తు ప్రధానయాజకుడుగా, రాజుగా పరలోకములో నియమించబడినప్పటి వరకు దేవుని నిత్యరాజ్యములో మానవ జాతి ఆయన పిల్లలుగా అభివృద్ధి చెందుటకు దేవుని ప్రణాళిక ఆయన ద్వారా "నిలిపి ఉంచబడినది." యేసుక్రీస్తు ద్వారా దేవుడు క్రొత్త నిబంధనను ఇచ్చినాడు. పాత నిబంధన రాళ్ళపై వ్రాయబడినది. క్రొత్త నిబంధన క్రైస్తవుని మనస్సు-హృదయముపై వ్రాయబడినది. ఇది దేవుడు ప్రజలందరిని ఎందుకు, ఎలా సృజించినాడనుటను గూర్చిన సత్యము. ప్రారంభము నుండి ముగింపు వరకు అది "లోపలినుండి బయటకు వెళ్ళు" ప్రణాళిక. ఇది తండ్రి/ కుమారులుగా దైవ/మానవ సంబంధమును గూర్చిన సత్యము (ఎఫెసీ. 2:19-22; హెబ్రీ. 2:11-13). మనము కలిగియున్న మతము "లోపలినుండి బయటకు వెళ్ళు" పనిచేయక పోయిన ట్లయితే, "శరీరేచ్ఛా నిగ్రహ విషయములో అవి ఎన్నిక చేయదగినవి కావని" అపొస్తలు డైన పౌలు చెప్పియున్నాడు (కొలొస్స. 2:23). క్రైస్తవులు "క్రీస్తునందు" ఉన్నారు. అయితే మనమింకా ఆదామునందున్నాము. తత్ఫలితముగా మన పాప స్వభావమును అడ్డగిం చుటకు మనకు సహాయముకావలెను (రోమా 13:14).

**2 యోహాను 7-11.** "ఎవడైనను ఈ బోధను తేక మీ యొద్దకు వచ్చినయెడల వానిని మీ ఇంట చేర్చుకొనవద్దు; శుభమని వానితో చెప్పను వద్దు. శుభమని వానితో చెప్పువాడు వాని దుష్ట క్రియలలో పాలివాడగును." క్రైస్తవులు తత్వవేత్తలతో ఈ విధముగా వ్యవహరించవలెను. దయచేసి ఈ పాఠము యొక్క ఉపోద్ఘాతమును మరల చూడండి. యోహాను ఈ "వెంబడించు" పత్రిక వ్రాయుటకు ఇది ప్రధాన ఉద్దేశముగా కనిపించుచున్నది. తత్వవేత్తలు దేవుని సహాయము లేకుండ సత్యము నొద్దకు వచ్చుటకు తీర్మానించుకొనుట వలన, వారికి సహాయపడుటలో క్రైస్తవులు చెప్పవలసినది ఏమిలేదు. "సత్య సంబంధియైన ప్రతివాడును నా మాట వినును" యోహాను 18:37-38 అని యేసు చెప్పియున్నాడు. తత్వవేత్తలు సత్యమును వినోదముగా చేయలేరు. సత్యము తత్వజ్ఞానము యొక్క శక్తిని దొంగిలిస్తుంది. "సత్యమనగా ఏమిటి?" అని పిలాతు ఆశ్చర్యపోయి నాడు. దురదృష్టవశాత్తు, "సత్యమైయున్న" ఒకే ఒకని సిలువకు అప్పగించుట ద్వారా అతడు యూదా మత తత్వజ్ఞానులను సంతోష పరచినాడు.

వివిధ రకములైన పాపులతో వారి అవసరతల ప్రకారము క్రైస్తవులు స్పందించవలెనని ఆజ్ఞాపించబడినారు. తత్వజ్ఞానులకు సత్యమును అంగీకరించండి లేకపోతే వెళ్ళిపొండి అని చెప్పవలసిన అవసరమున్నది. క్రీస్తు శరీరమునందలి అవినీతిపరులైన సభ్యులను సాతానునకు తిరిగి అప్పగించవలసిన అవసరం ఉన్నది. "ప్రభువు దినమున వాని ఆత్మ రక్షింపబడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై" 1 కొరింథీ. 5:4, 5. సంఘ సభ్యుడైన వ్యక్తి "మత బేధములు" కలిగించు వాడైతే ఒకటి రెండు సార్లు హెచ్చరించిన తరువాత వాడు తిరిగి మారుమనస్సు పొందువరకు అతనిని సహవాసము నుండి బహిష్కరించవలెను (తీతు. 3:10). భౌతిక వస్తువులు పంచుకొనుట కొరకైన నియమము: "ఎవడైనను పనిచేయనొల్లని యెడల భోజనము చేయకూడదు" థెస్స. 3:10. రోమాలోని పరిశుద్ధులను, "మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా బేధములను ఆటంకములను కలుగుజేయు వారిని కనిపెట్టయుండునని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి" రోమా 16:17 అని పౌలు హెచ్చరించినాడు. థెస్సలొనీకయ సహోదరులను అతడు, "అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధిచెప్పుడి, ధైర్యము చెడినవారిని ధైర్యపరచుడి, బలహీనులకు ఊతనియ్యుడి, అందరియెడల దీర్ఘశాంతముగలవారై ఉండుడి" థెస్స. 5:14 అని అర్థించినాడు. సమస్యలో ఉన్న వ్యక్తి యొక్క అవసరత ప్రకారము తమ్మును తాము క్రమపరచుకొనవలసియున్నది. "సత్య ము నుండి తొలగిపోయిన" యాకోబు 5:19 మన సహోదరులను, వెనుకకు తెచ్చుట కు ప్రయత్నించు బాధ్యతను మనము కలిగియున్నాము.

**3. యోహాను.** సంఘము ఒక రాశిప్రమాణముగా, యేసుక్రీస్తు సువార్తీకరణ జట్టులో పనిచేయు బాధ్యతను కూడ కలిగియున్నది. లోక రాజ్యములో ఉన్న ప్రజలకు యేసు బోధించిన దేవుని రాజ్యపు అదే సందేశమును మనము ప్రకటిస్తాము (మత్తయి 28:18-20; అపొ.కార్య. 8:4; 18:26). సంఘ సభ్యులలో ప్రతి ఒక్కరు క్రీస్తు శరీరము లో పనిచేయవలెను (రోమా 12:4-8; 1 కొరింథీ. 12:12-31). మనము మన నిరీక్షణను పంచుకొనుటకు వ్యక్తిగత బాధ్యత కూడ కలిగి ఉన్నాము (1 పేతురు 3:15-16).

"ప్రపంచమంతటికి" చేరుటకు, ఇతర సంఘములతో సహకరించుటకు, దేవుని ప్రజల యొక్క స్థానిక సంఘము కొరకు యోహాను సాధారణ ప్రణాళికను తెలియజేసి నాడు. సువార్తీకరణ యొక్క ఈ సాధారణ ప్రణాళిక, లోక రాజ్యమునందలి తప్పిపోయిన ప్రజలను దృష్టించుట కొరకు, సత్యము ప్రేమ వారి విలువ పద్ధతి అయిన సంఘ సభ్యుల ద్వారా బలపరచబడినది. గాయు సత్యమునకు విశ్వాసపాత్రుడైనందున యోహాను అమితమైన సంతోషము కలిగి ఉన్నాడు. అనగా గాయు సత్యమందు నడుచుచున్నాడు. సువార్తీకరణలో చేయవలసినపనులు చేయకుండ వెనుకకు పెట్టుట వలన సంఘములో చాలా తక్కువ సంతోషము ఉంటుంది.

"ఆత్మసంబంధమైన వరముల" కాలము తరువాత సువార్త పని చేయుటకు యోహాను చూపిన మాదిరి "సత్యమునకు సహకారులవుట" (వ. 8). "ఆయన నామము నిమిత్తము" యోహాను సభ్యుడుగా ఉన్న సంఘము నుండి కొంతమంది సహోదరులు సువార్త పని చేయుటకు బయటికి వెళ్ళియున్నారు. అన్యదేవతలను ఆరాధించువారి మధ్యకు వారు వెళ్ళియున్నారు. అచట వారు పరాయివారు. వారు సాధరణముగా పనిచేయు స్థలములలో వారికి "అతిధి మర్యాదలు" చేయుటకు సంఘ సభ్యుల కొరకు ఆ ప్రణాళిక ఇవ్వబడినది. వారు ముందు జాగ్రత్తలు కలిగిలేరు కాబట్టి, దేవుని ప్రజలు "దేవునికి తగినట్టుగా వారిని సాగనంపవలెను." ఆయన నామము కొరకు బయటకు వెళ్ళిన వారితో దేవుని పరిశుద్ధాత్మ ఉన్నాడు. కాబట్టి వారు "దేవునికి తగినట్టుగా" వారిని ఆదరించ వలెను. అపొస్తలుడైన యోహాను అపొస్తలు డుగా (మరియు ఒక వేళ సంఘమునకు పెద్ద అయి ఉండవచ్చును) సేవజేస్తున్న చోట ఆ ప్రణాళిక క్రియరూపములో పెట్టబడుటవలన అది యేసు ద్వారా విలువైనదిగా ఎంచబడినది. అది సత్యము "నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచు కొనుచున్నారని వినుటకంటె నాకు ఎక్కువైన సంతోషము లేదు"అని యోహాను చెప్పినాడు. యేసు జట్టులో గాయు, దేమేత్రియు పనిజేస్తున్నారు. దియొత్రెఫే తను చేయవలసినది చేయుటకు తిరిస్కరించినాడు. అతనికి అహం సమస్య ఉన్నది.

యేసు ఇంకను రాజైయున్నాడు. ఆయన తండ్రి కొరకు మరియు మన కొరకు ప్రపంచ సువార్తీకరణ ఇంకా దేవుని చిత్తమైయున్నది (2 పేతురు 3:9). యోహాను వివరించిన ప్రణాళిక నందలి మంచిని మనము అంగీకరించుదుమా లేక చెడును అనుకరించుదుమా (వ. 11)? మనము గాయు దేమేత్రితో పోల్చబడుదుమా లేక దియొత్రెఫేతో పోల్చబడుదుమా? అది మనము చేయవలసిన ఎన్నిక. యోహాను బయలుపరచిన ప్రణాళిక సత్యసంబంధమైనది. అది సంబంధము కలిగిన సత్యము. ఈ ప్రణాళిక మొదటి శతాబ్దములో పనిజేసినది. అది అన్ని యుగములలో, అన్ని స్థలములలో మరియు ప్రజలందరి కొరకు పనిజేస్తుంది -అది సంబంధము కలిగి ఉన్నది. వారి హృదయములలో సత్యప్రేమలు ఉన్న క్రైస్తవులు ఆయన నామము కొరకు బయటకు వెళతారు. వారికి ఆర్థిక సహాయము, వేదాంతములో ధృవీకరణ పత్రము; రెండూ ఉపయోగకరమై నప్పటికి, అక్కరలేదు (1 కొరింథీ. 9:14-19). దానికి సత్యమునందు విశ్వాసము మరియు తప్పి పోయిన ప్రజల కొరకు ప్రేమ అవసరము ఉంది.

యోహాను పత్రికల యొక్క ఈ అధ్యయనమునందు ఇది చివరి పాఠము యాకోబు, పేతురు, యోహాను పత్రికలనుండి తీసికొనిన పాఠముల యొక్క ఈ పుస్తకములలో ఇది చివరి పాఠము. వారు ఏర్పాటు చేసినది **సంపూర్ణమైన దేవుని చిత్తము.** క్రైస్తవులు దేవుని చిత్తమును అంగీకరించి నప్పటికి, మనము సంపూర్ణ దేవుని చిత్తములోనికి ఎదుగుట అవసరమని మనమర్థము చేసికొనవలెను. మనము ఆ స్థాయిలోలేము మరియు కొన్ని విషయములలో ఆ స్థాయికి ఎదుగ లేము; అయితే, మన చిత్తమును దేవుని చిత్తమువలె చేయుట విశ్వాసులైన క్రైస్తవులందరి గురి కావలెను. మనము ఎదుగుతుండగా దేవుని కృపను అభినందిస్తాము. మనము నేర్చుకొనిన దాని నందలి మన విశ్వాసమును దేవుడు బలపరచునుగాక. పరలోకమందలి మన తండ్రిని గూర్చి యేసుక్రీస్తు మరియు లేఖనముల ద్వారా అధికముగా తెలిసికొను ఆత్మీయ స్థాయిలో మన ముండునట్లు ఈ ప్రార్థన అడుగుదము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. దానిపై యేసు శిరస్సుగా ఉన్న దేవుని సంఘ ప్రభుత్వమును గూర్చిన సత్యము ఎందుకుచాలా క్లిష్టమైనది? సంఘము పెద్దలను నియమించునంత పరిపక్వత చెందినట్లయితే, నాయకులను గుర్తించి నియమించుటకు సంఘము ఏ పద్ధతిని వాడవలెను? సంఘ ప్రభుత్వమును గూర్చి వారర్థము చేసికొనిన సత్యమును ప్రక్కన పెట్టి, సంఘములో పెద్దలు కాగోరి ఆ పదవిని చేపట్టు అర్హత కలిగిన ప్రజలున్నప్పటికి, సంఘము దానిని చేయకుండుటకు నిర్ణయించు కొనినచో, ఆ నిర్ణయము ఏ విధముగా లెక్కించబడుతుంది?
2. దేవుని ప్రజల సంఘములుగా "ఏర్పరచబడినదైన అమ్మగారికిని ఆమె పిల్లలకును" అను మాటను వ్యాఖ్యానించుటకు సాధ్యమగు, ఈ పాఠములో ఉంచిన మూడు కారణములేమిటి? సంఘమే గ్రహీతలు అను ఊహ సరైనది కానట్లయితే, మరి గ్రహీతలు ఎవరు? యోహాను ఒక కుటుంబమునకే పత్రిక వ్రాశాడు అనునది మన ఊహ అయినట్లయితే, అతడు పత్రిక ఎందుకు వ్రాశాడు అను దానితోఎలా విభేదిస్తుంది? యోహాను తన రెండవ పత్రికను ఎందుకు వ్రాసినాడు?
3. "లోపలినుండి బయటకు వెళ్ళు" మతముగా మతము యొక్క ఉద్దేశమును వివరించుము. "లోపలినుండి బయటకు వెళ్ళు" మరియు "బయటనుండి లోనికి వచ్చు" మతముల మధ్య గుర్తింపదగిన వ్యత్యాసమేమిటి? పై ప్రశ్నలకు, క్రొత్త నిబంధన మరియు ఇశ్రాయేలీయులతో దేవుడు చేసిన నిబంధన నీ జవాబునకు ఎలా సంబంధించి ఉన్నవి?
4. క్రీస్తు విరోధిని గుర్తించుటకు యోహాను "వంచకుడు" అను మాటను జతచేసి యున్నాడు. సంఘము కొరకైన యోహాను ఆజ్ఞలు క్రీస్తు విరోధి ఒక దానితో ఒకటి పనిచేయుటకు, ఇది ఎంత ప్రభావము చూపుతుంది?

5. క్రైస్తవులు మన విశ్వాసము కలిగియున్న సత్యము యొక్క కొన్ని తరగతుల జాబితా వ్రాయుము. క్రైస్తవులు మనమెదుర్కొను పరిస్థితులను ఎలా దృష్టించుతామో ఈ వివిధములైన సత్యములు ఎలా వివరిస్తాయి?

6. ఆరాధన కార్యము బహుశా విగ్రహారాధనగా ఎలా అవుతుంది? మన ఆరాధన "ఆత్మతో సత్యముతో" లేనట్లయితే, మనము ఆరాధన అని పిలుచు క్రియను ఏవి ప్రభావితము చేసినవి? మంచికైనా, చెడుకైనా ఉజ్జీవ ప్రసంగికుడు ఎంతగా పనిజేయగలడు?

7. సంపూర్ణ హక్కులతో దేవుని కుమారులుగా తన ప్రజలను అభివృద్ధి పరచుటకు దేవుని ప్రణాళిక, క్రైస్తవులు ఇప్పుడు "క్రీస్తునందు" అనుభవిస్తున్న కృపకొరకైన ఉద్దేశము. క్రీస్తు వచ్చి తన భూపరిచర్యను సంపూర్తి చేయువరకు దేవుడు దానిని ఎందుకు నిలిపి ఉంచాడు?

8. యోహాను సువార్తీకరణ ప్రణాళికను వివరించుము? ఈ ప్రణాళికలో పనిచేయు క్రైస్తవుల రెండు లక్షణములను వ్రాయుము.